APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com
ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి సంపుటి 20 సంచిక 35 ఆదివారం 18 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల- 5 రూ

### లకుమారపు మల్లయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కల్వకుంట్ల కవిత


3లో

### కేంద్ర ప్రభుత్వం చిరు వ్యాపారులకు 5 లక్షల రూపాయలు వడ్డీ లేని ఋణాన్ని అందచేయాలి


3లో

## తెలంగాణ ప్రయోజనాలకు
# తీరని ముప్పు

మిగతా 2లో

**గోదావరి-కావేరి లింకు ముసుగులో తెలంగాణ నీటి హక్కులకు మరణశాసనం**

- గురువుకు రేవంత్ దాసోహం.. దన్నుగా కేంద్రం
- ఎన్డబ్ల్యూడీఏ సమావేశ ఎజెండాగా జీసీ లింకు
- ఆ ముసుగులో బనకచర్ల ప్రాజెక్టుకు ప్రణాళికలు
- కృష్ణానదీ జలాల్లోనూ రాష్ట్రానికి తీరని అన్యాయం
- కాంగ్రెస్ నిర్వాకంతో మన ప్రాజెక్టులకు ముప్పు
- బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్ నిప్పులు



హైదరాబాద్, **నీలగిరి వార్త**
గోదావరి-కావేరి లింకు ముసుగులో బనకచర్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని వివరించారు. ఇటు గోదావరి, అటు కృష్ణాలో తెలంగాణ నీటి వాటాలకు ఎసరు పెడుతున్నారని చెప్పారు. తెలంగాణ ప్రయోజనాలకు తీరని ముప్పు వాటిల్లుతున్నా ఇక్కడి రేవంత్‌రెడ్డి సర్కార్ మాత్రం మొద్దునిద్రలో ఉన్నదని నిప్పులు చెరిగారు.తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో కలిసి శనివారం ప్రత్యేకంగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ ఢిల్లీలో నవంబర్ 3న ఎన్డబ్ల్యూడీఏ సమావేశం

**24 గంటల పాటు మోటర్లు ఆన్‌చేసి నీళ్లెత్తలేదు. పంప్‌హౌస్‌ల వద్దకు తీసుకెళ్తే సర్కార్ ఫెయిల్యూర్‌ను చూపిస్తా? ఎన్ని గంటలు నడిపినవో? ఎన్ని నీళ్లెత్తినవో తెలుస్తుంది. కల్వకుర్తిలో 35 టీఎంసీలు ఎత్తే అవకాశముంటే 13 టీఎంసీలే ఎత్తి మిగిలినవి ఏపీకి ధారాదత్తం చేసినవు. రుజువు చేయడానికి రెడీగా ఉన్నా.. పోదాం పా..**

## సీఎం రేవంత్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు



హైదరాబాద్, **నీలగిరి వార్త** సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఆడబిడ్డలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, ఆడబిడ్డల ఆరాధనకు బతుకమ్మ నిలువెత్తు నిదర్శనమన్నారు. తీరొక్క పూలతో, ఘనమైన బతుకమ్మలతో ఆడబిడ్డలంతా ఆటపాటలతో సద్దుల బతుకమ్మ సంబురాలను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పండుగ వేళ ప్రతి ఇంటా సిరిసంపదలు, సుఖశాంతులు వెల్లివిరియాలన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు మాజీ సీఎం కేసీఆర్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.



## సరస్వతీ దేవి అలంకారంలో
# భద్రకాళి అమ్మవారు

- భక్తజన సంద్రంగా మారిన భద్రకాళి ఆలయం
- రూ.కోటి వ్యయంతో నిర్మించిన 27 అడుగుల రథం ఆలయానికి సమర్పణ
- అమ్మవారిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్, **నీలగిరి వార్త**
చారిత్రక ప్రసిద్ధిగాంచిన వరంగల్ శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఏడో రోజుకు చేరుకున్నాయి. శనివారం అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున 4 గంటలకు నిత్య పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారిని సరస్వతీ మాతగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారిని దర్శించుకుంటే సకల

- మిగతా 2లో పేజిలో

# ఈనెల 24 వరకు సౌదీకి విమాన సర్వీసుల బంద్


2లో

- ఇండిగో, ఆకాశ ఎయిర్ విమానయాన సంస్థలు భారత్ నుంచి సౌదీకి రద్దు
- గల్ఫ్ దేశాల్లో పరిస్థితులు మెరుగుపడకపోవడంతో
- విమాన సర్వీసుల రద్దు ఆకాశ ఎయిర్ ఒక ప్రకటన

## ఏపీని 'సౌత్ బీహార్'గా
# మారుస్తున్నారు

- టీడీపీ, వైసీపీలది ప్రతీకార రాజకీయం
- స్వేచ్ఛాయుత ఎన్నికలకు చర్యలు తీసుకోవాలి
- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి


2లో



# కూటమి అరాచకాలను ఎన్నికల కమిషన్ చూస్తూ ఊరుకోవడం సరికాదు

విశాఖపట్నం, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షాన్ని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వం సాగిస్తున్న దౌర్జన్యకాండను రాష్ట్ర ఎన్నికల కమిషన్ చూస్తూ ఊరుకోవడం సరికాదని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజులుగా కూటమి చేస్తున్న అరాచకాలను నియంత్రించేందుకు ఎస్ఈసీ తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు.

విశాఖపట్నంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మీడియాతో బొత్స మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టి ప్రజాస్వామ్యన్ని పరిరక్షించాలని కోరారు. ఎస్ఈసీ అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ప్రతి అభ్యర్థికి సమాన అవకాశాలు కల్పించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంత ముఖ్యమో నామినేషన్ వేసే హక్కు కూడా అంతే ముఖ్యమని, కూటమి పాలనలో మాత్రం ఏ పౌరునికి ఎటువంటి స్వేచ్ఛ, హక్కులు లేకుండా బెదిరింపులు, దాడులు, దౌర్జన్యాలు సాగిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు, బెదిరింపులు చోటుచేసుకోకుండా పర్యవేక్షించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తేల్చి చెప్పారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడటం ఎన్నికల కమిషన్ బాధ్యత అని, అంతే తప్ప అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా వ్యవహరించడం కాదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని ఆయన గుర్తు చేసారు. రాయలసీమతో పాటు పల్నాడు ప్రాంతాల్లో నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా దౌర్జన్యాలు, బెదిరింపులు, ప్రత్యర్థి అభ్యర్థులను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలనే తాపత్రయంతో ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కడం ప్రజాస్వామ్య సంప్రదాయం కాదని గుర్తు చేశారు. అధికార బలాన్ని ఉపయోగించి ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ఆ హక్కును హరించే ప్రయత్నాలను సహించరాదని పేర్కొన్నారు.

**గ్రేటర్ లో గెలిపిస్తే మెరుగైన పాలన అందిస్తాం:**

మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ప్రజల ముందుకు వెళ్తారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారు. మేయర్ అభ్యర్థితో పాటు కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించి విశాఖ అభివృద్ధికి సహకరించాలని నగర ఓటర్లను కోరుతున్నా. ప్రజలకు మంచి పరిపాలన అందించడమే మా లక్ష్యం. గతంలో మేము అందించిన పాలనను మించిన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. విశాఖ ప్రజలు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి గెలిపించాలి.

జీవీఎంసీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. మొత్తం 120 డివిజన్లలో పార్టీ అభ్యర్థులను బరిలోకి దించేందుకు కసరత్తు పూర్తి చేస్తున్నాం. ఇప్పటికే 74 డివిజన్లకు అభ్యర్థులను ప్రకటించాం, తాజాగా మరో 34 డివిజన్లకు అభ్యర్థులను కూడా ఇప్పుడు ప్రకటించాం. మిగిలిన 12 డివిజన్ల అభ్యర్థుల పేర్లను ఆదివారం ఉదయం ప్రకటిస్తాం.

## ప్రజలను భయపెట్టి వైసీపీ ఏం సాధిస్తుంది?

తెనాలి, పులివెందులలో శనివారం జరిగిన సంఘటన ప్రజాస్వామ్యానికి చీకటి రోజు. సమాజంలో అల్లర్లు, అలజడులు సృష్టించి ప్రజల్ని భయాందోళనలకు గురి చేయడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని మూర్ఖంగా వైసీపీ ఆలోచిస్తుందని రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖామంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజలను భయపెట్టినట్లుగా ఇప్పుడు కూడా అదే పంథాను కొనసాగిస్తుందని చెప్పారు. తెనాలిలో శనివారం నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పూర్తి ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరగాలని, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించి ప్రతి ఒక్కరికి ఎన్నికల్లో పాల్గొనేలా అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షిస్తున్నారు. ప్రతి ఒక్కరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనాలని భావిస్తున్నారు. గత ప్రభుత్వంలో జరిగినట్లుగా ఏకగ్రీవాల కోసం అరాచకాలు సృష్టించిన విధంగా కాకుండా ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోంది. అయితే ఇందుకు విరుద్ధంగా వైసీపీ మాత్రం రాష్ట్రంలో అలజడులు, అశాంతి సృష్టించి ప్రజలను భయపెట్టాలని భావిస్తోంది. గత ప్రభుత్వంలో కనీసం నామినేషన్లు కూడా వేయనివ్వకుండా వైసీపీ చేసిన పిచ్చి ఆలోచనలతో ప్రజలంతా ఎంత ఇబ్బందిపడ్డారో రాష్ట్రమంతా చూసింది. ఇప్పుడు కూడా అదే పంథాలో వైసీపీ ఉండడం దురదృష్టకరం. పులివెందులలో శనివారం వైసీపీ ప్రేరేపిత హింసాత్మక సంఘటనలు అత్యంత దురదృష్టకరం. దీనిని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలి అన్నారు.

## ఈనెల 24 వరకు సౌదీకి విమాన సర్వీసుల బంద్

సౌదీ, గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుండడంతో విమానయాన సంస్థలు సౌదీకి తమ సర్వీసులను ఈనెల 24 వరకు నిలిపివేశాయి. ఈ మేరకు ఆ సంస్థలు శనివారం ఒక ప్రకటన విడుదల చేశాయి. ఇండిగో, ఆకాశ ఎయిర్ విమానయాన సంస్థలు భారత్ నుంచి సౌదీకి తమ విమాన రాకపోకలను ఈనెల 24 వరకు రద్దుచేయగా.. ఎయిర్ ఇండియా ఈనెల 20 వరకు తన సర్వీసులను క్యాన్సిల్ చేసింది.

ఈనెల 24 వరకు సౌదీకి విమాన సర్వీసుల బంద్

ఇంటర్‌నెట్ డెస్క్: గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుండడంతో విమానయాన సంస్థలు సౌదీకి తమ సర్వీసులను ఈనెల 24 వరకు నిలిపివేశాయి. ఈ మేరకు ఆ సంస్థలు శనివారం ఒక ప్రకటన విడుదల చేశాయి. ఇండిగో, ఆకాశ ఎయిర్ విమానయాన సంస్థలు భారత్ నుంచి సౌదీకి తమ విమాన రాకపోకలను ఈనెల 24 వరకు రద్దుచేయగా.. ఎయిర్ ఇండియా ఈనెల 20 వరకు తన సర్వీసులను క్యాన్సిల్ చేసింది. అంతకుముందు ఈ సంస్థలు ఈనెల 17 వరకు తమ సర్వీసులను రద్దుచేసిన విషయం తెలిసిందే. గల్ఫ్ దేశాల్లో పరిస్థితులు మెరుగుపడకపోవడంతో విమాన సర్వీసుల రద్దును ఈనెల 24 వరకు పొడిగించాయి. 'సౌదీ అరేబియాలో పరిస్థితిని ఎప్పటికపుడు పరిశీలిస్తున్నాం. ఉద్రిక్తతల నేపథ్యంలో రియాద్, జెద్దా, దమ్మం, మదీనాకు మా సర్వీసులను ఈనెల 24 వరకు రద్దు చేయాలని నిర్ణయించాం. ప్రభావిత కస్టమర్లకు ఈ మేరకు నోటిఫికేషన్లు పంపాం. వారికి ఎప్పటికపుడు సమాచారం అందిస్తున్నాం' అని ఇండిగో ఒక ప్రకటనలో తెలిపింది. కాగా.. ఢిల్లీ, హైదరాబాద్, ముంబై నుంచి రియాద్‌కు ఇండిగో విమాన సర్వీసులు నడుపుతోంది.

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రియాద్‌కు భారత్ నుంచి విమానాల రాకపోకలను ఈనెల 24 వరకు నిలిపివేయాలని నిర్ణయించామని ఆకాశ ఎయిర్ ఒక ప్రకటనలో వెల్లడించింది. అలాగే, జెద్దాకు ఈనెల 21 వరకు విమాన సర్వీసులను పొడిగించామని ఆకాశ ఎయిర్ తెలిపింది. ఇక ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ కూడా దమ్మం, జెద్దా, రియాద్‌కు తమ సర్వీసులను ఈనెల 20 వరకు నిలిపివేశాయి. ఈ మేరకు ఆ రెండు సంస్థలు ఒక ప్రకటన విడుదల చేశాయి. కాగా.. కేరళలోని కోజికోడ్ నుంచి రియాద్‌కు రోజువారీ విమానాలను.. బెంగళూరు, కోచి, కన్నూర్ నుంచి వారానికి మూడు విమానాలను ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ నడుపుతోంది. అలాగే బెంగళూరు, మంగళూరు, ఢిల్లీ నుంచి దమ్మంకు.. కోజికోడ్, మంగళూరు, బెంగళూరు నుంచి జెద్దాకు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానాలు నడుపుతున్నది.

## ఏపీలో జరుగుతున్నది ఎన్నికలు కాదు..

శనివారం తాడేపల్లిలోని వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రజలకు చేసిందేమీ లేక, ఎన్నికల్లో ఘోర పరాజయం తప్పదన్న భయంతోనే ప్రతిపక్ష అభ్యర్థులు కనీసం నామినేషన్లు కూడా వేయకుండా పోలీసుల అండతో భౌతిక దాడులకు తెగబడుతోందని మండిప డ్డారు. పులివెందుల వంటి చోట్ల పోలీసులే నేరుగా కార్లపై దాడులు చేయడం అధికార పక్ష కిరాయి సైన్యంలాంటి తీరుకు అద్దం పడుతోందని ఆరోపించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) పూర్తిగా నిష్క్రియాపరంగా మారిపోయిందని, వ్యవస్థలను మేనేజ్ చేస్తూ చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి, తమ పాలనపై ధైర్యం ఉంటే ప్రతిపక్ష అభ్యర్థులను స్వేచ్ఛగా నామినేషన్లు వేయనిచ్చి, ఎన్నికల బరిలో ప్రజా తీర్పును ఆహ్వానించాలని ఆయన సవాల్ విసిరారు.రాష్ట్రంలో జరుగుతున్నది స్థానిక సంస్థల ఎన్నికలు ఎంతమాత్రం కాదు. ఇది ముందస్తు ప్రణాళికతో చంద్రబాబు నాయుడు నడిపిస్తున్న ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్. ఎన్నికల పేరుతో ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేస్తున్నారు. 15 లక్షల మంది మృతుల ఓట్లతో పాటు మరో 29 లక్షల బోగస్, డూప్లికేట్ ఓట్లు.. ఇలా మొత్తం 44 లక్షల అనుమానాస్పద ఓట్లు జాబితాలో ఉన్నాయి. దగ్గరలోనే ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ముగుస్తున్న తరుణంలో దాన్ని పూర్తికాకముందే ఇంత హడావుడిగా లేని ఓట్లతో ఎన్నికలు జరపాల్సిన అవసరం ప్రభుత్వానికి ఎందుకొచ్చింది? కేవలం 12 రోజుల్లోనే మొత్తం తంతు ముగించేలా కుట్ర పన్నారు. చిట్టచివరి నిమిషంలో రిజర్వేషన్లు ప్రకటించి, ఎవరూ సిద్ధం కాకుండా చేశారు. అధికారంలో ఉన్న అడ్వాంటేజ్‌తో ప్రతిపక్షానికి అసలు అవకాశమే లేకుండా షెడ్యూల్ ఖరారు చేసుకున్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా నామినేషన్లకు రోజుకు కేవలం నాలుగు గంటలు (ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు) మాత్రమే సమయం ఇచ్చారు. ఆ నాలుగు గంటల్లో కూడా వైయస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి వస్తే భౌతికంగా అడ్డుకుంటున్నారు.

## ఏపీని 'సౌత్ బీహార్'గా మారుస్తున్నారు

అమరావతి టీడీపీ, వైసీపీలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలు దాష్టీక రాజకీయాలు చేస్తూ, ప్రతీకారాలతో రతనాల సీమను రక్తసీమగా మారుస్తున్నాయని ఆరోపించారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ను మరో 'సౌత్ బీహార్'గా మార్చే పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న హింసాత్మక ఘటనలపై సోషల్ మీడియా వేదికగా ఆమె స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రాయచోటి, పుంగనూరులో జరిగిన ఘర్షణలు రాష్ట్ర ఎన్నికల చరిత్రలో ఆందోళనకరమైన పరిణామాలని షర్మిల అన్నారు. ప్రశాంతంగా జరగాల్సిన ఎన్నికలను ఘర్షణలు, దాడులతో రణరంగంగా మారుస్తున్నారని విమర్శించారు. కూటమిది నిజంగా పవిత్ర పాలనే అయితే దాడులు ఎందుకు? బలవంతపు ఏకగ్రీవాలు ఎందుకు? నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడమెందుకు? అని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. నాడు వైసీపీ హయాంలో హింసాకాండ జరిగితే, నేడు టీడీపీ హయాంలో అంతకుమించిన ఘోరాలు జరుగుతున్నాయని ఆమె పోల్చారు.

## దసరా ఉత్సవాల సందర్భంగా ట్రైసిటీలో ట్రాఫిక్ ఆంక్షలు

వరంగల్, అక్టోబర్ 17 ఉర్సు రంగలీల మైదానంలో జరిగే దసరా ఉత్సవాల సందర్భంగా అక్టోబర్ 20 మధ్యాహ్నం 3 గంటల నుంచి 21వ తేదీ తెల్లవారుజామున 3 గంటల వరకు ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత తెలిపారు. ఖమ్మం నుంచి కరీంనగర్, హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాలు పున్నెలు క్రాస్, ఐనవోలు, కరీంనగర్ నుంచి ఖమ్మం వెళ్లే వాహనాలు కేయూసీ, పెద్దమ్మగడ్డ, పోచమ్మ మైదాన్, కాశిబుగ్గ, ఫోర్ట్ రోడ్డు మీదుగా, హైదరాబాద్ నుంచి ఖమ్మం వెళ్లే వాహనాలు కరుణాపురం, వెంకటాపురం, ఐనవోలు మీదుగా వెళ్లాలన్నారు.

## సరస్వతీ దేవి అలంకారంలో భద్రకాళి అమ్మవారు

విద్యలు, జ్ఞానం సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసమని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక రథసేవ నిర్వహించారు. మానవ శరీరాన్ని రథంతో పోలుస్తారని, అమ్మవారి రథాన్ని లాగడం ద్వారా జీవిత ప్రయాణం సాఫీగా సాగుతుందని భక్తుల నమ్మకమని అర్చకులు వివరించారు. దీంతో భక్తులు ఉత్సాహంగా రథసేవలో పాల్గొన్నారు. నవరాత్రి కల్పాన్ని అనుసరించి కాళరాత్రి, రక్తబీజహా దుర్గా క్రమంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆదివారం దుర్గాష్టమి సందర్భంగా భద్రకాళి అమ్మవారి జన్మోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.భద్రకాళి దేవస్థానంలో నూతనంగా రూ.కోటి వ్యయంతో తయారు చేయించిన 27 అడుగుల ఎత్తైన రథాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఆలయానికి సమర్పించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు, వారి బంధుమిత్రుల సహకారంతో ఈ రథాన్ని తయారు చేయించారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా నిర్మించిన ఈ రథం భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ఒకరి ఉద్యోగం మరొకరు ఊడగొట్టేందుకు ఎత్తులకు పైఎత్తులు



విద్యుత్తు శాఖ మంత్రి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క లేకుండానే ఆ శాఖపై సీఎం సమీక్ష నిర్వహించడమే కాదు.. సమీక్షలో 'మీరు మారడం లేదు. ఉత్పత్తి జరుగడం లేదు. ఉద్యోగం ఊడుద్ది' అంటూ హెచ్చరికలు జారీ చేయడం వెనుక మతలబు ఇదేనని ఆయన స్పష్టంచేశారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి ఇటీవల జరిగిన అనేక సమీక్షల్లో తన వైఫల్యాలను స్పష్టంగా అంగీకరిస్తున్నారని, ఈ పరిస్థితుల్లో కేంద్రం కల్పించుకొని ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలని డిమాండ్ చేశారు. శనివారం ఆయన 'నమస్తే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన అనేక అంశాలను వెల్లడించారు.

సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రుల మధ్య విభేదాలున్నాయని మీరు ఎలా చెప్పగలరు?

జీవన్‌రెడ్డి: ఈ విషయంలో నాకు పక్కా సమాచారం ఉన్నది. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకు మధ్య ప్రచ్ఛన్న యుద్ధమే కాదు.. తీవ్ర విభేదాలు ఉన్నాయి. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, సీఎం రేవంత్‌రెడ్డి పరిపాలన వైఫల్యాలు, ఆయన చేస్తున్న అవినీతి, ప్రభుత్వ వైఫల్యం, రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులు, ప్రజాగ్రహం తదితర విషయాలన్నింటిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌కు, రాల్‌గాంధీ, ప్రియాంకగాంధీకి నివేదిక రూపంలో వివరించారు. రాష్ట్రంలో పాలన సరిగా లేదని.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్నదని వారు వివరించడంతో డిప్యూటీ సీఎం, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సీఎంకు మధ్య అంతర్గత విభేదాలు తీవ్రస్థాయికి చేరాయి.

# తెలంగాణ ప్రయోజనాలకు తీరని ముప్పు

నిర్వహించనున్నదని, ఎజెండాను అన్ని రాష్ట్రాలకు పంపిందని వివరించారు.

అందులో గోదావరి-కావేరి లింకును చేర్చారని, ఆ ముసుగులో తెలంగాణపై పెద్ద కుట్రకు తెరతీశారని వివరించారు.

నాడు కుక్కిన పేనులా పడుండి.. నేడు కుట్రలుకేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నం తకాలం కుకిన పేనులా పడున్న తెలంగాణ ద్రోహులంతా ఇవ్వాళ మళ్లీ నిద్రలేచారని, కుట్రలకు పాల్పడుతున్నారని హరీశ్ ధ్వజమెత్తారు. జీసీ లింకును ఇచ్చంపల్లి, సమ్మక్క సాగర్ నుంచే చేపట్టాలని తాము అధికారంలో ఉన్నప్పుడు పట్టుబట్టామని, ఆ ప్రతిపాదనలకు అనుగుణంగా అన్ని రాష్ట్రాలతో ఎంవోయూకు సైతం ఎన్‌డబ ్ల్యూడీఏ సిద్ధపడిందని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఇప్పుడు కొత్తకుట్రలు ప్రారంభమయ్యాయని, గత ప్రతిపాదనలను కేంద్రం పక్కకు నెడుతున్నదని ధ్వజమెత్తారు. అక్టోబర్ 7న కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు చంద్రబాబు లేఖ రాశారని, గోదావరి-కావేరి లింకును పోలవరం నుంచి చేపట్టాలని, ఎజెండాలో చేర్చాలని కోరారని, అందుకు అనుగుణంగానే ప్రస్తుతం ఎన్‌డబ్ల్యూడీఏ ఎజెండాలో ఆ అంశాన్ని పొందుపరిచారని ఆక్షేపించారు. జీసీ లింకు ముసుగులో పోలవరం- బనకచర్ల లింకు ప్రాజెక్టును ముందుకు తీసుకుపోయి, గోదావరి జలాలను అక్రమంగా ఆంధ్రాకు తరలించేందుకు విష కూటమిలా తయారయ్యారని, కోవర్టు రేవంతు తెలంగాణ నీటి హకులను నిండా ముంచుతున్నాడని మండిపడ్డారు. తొలుత గోదావరిలో 200 టీఎంసీలు తీసుకుపోయేందుకు పోలవరం-బనకచర్లను, ఆపై నల్లమలసాగర్‌ను తెరమీదికి తెచ్చారని, బీఆర్ఎస్ హెచ్చరికలతో ఆ ప్రాతిపదనలపై వెనక్కి తగ్గారని వివరించారు. ఇప్పుడు రూటు మార్చి కేంద్రం అండతో గోదావరి-కావేరి నదుల అనుసంధానం పేరిట బనకచర్లకు మార్గం సుగమం చేసుకునేందుకు మూడో ప్రతిపాదనకు సిద్ధమయ్యారని వివరించారు.

పోలవరం నుంచి బొల్లపల్లి, నాగార్జునసాగర్, సోమశిల ద్వారా కావేరికి నీళ్లు తరలించే ప్రణాళికలు సిద్ధం చేశారని, ఇది మొత్తంగా తెలంగాణ నదీజలాలను కబళించే కుట్ర అని వివరించారు. పోలవరం నుంచి కావేరికి నేరుగా కలిపే అనుసంధానంలో తెలంగాణను లేకుండా చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటివరకు నీళ్లున్నా.. నీటి హకులున్నా రేవంత్ ప్రభుత్వం వినియోగించలేదని, ఇప్పుడు చంద్రబాబు ఏకంగా నీటి హకులే లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు.

కేంద్రానికి బాబు లేఖల మీద లేఖలు

గోదావరి జలాలను తరలించుకుపోయే లింకు విషయంలో చంద్రబాబు లేఖల మీద లేఖలు రాస్తున్నారని, ఢిల్లీలో మీటింగులకు అటెండవుతున్నారని, రేవంత్‌రెడ్డి మాత్రం రాతి బొమ్మలా నిలబడి చూస్తున్నాడని దుయ్యబట్టారు. 'గోదావరి-కావేరి లింకులో సమ్మక సాగర్ నుంచి నాగార్జునసాగర్ మీదుగా జలాలను తీసుకువెళ్లాలి. తెలంగాణకు సంబంధించి గోదావరిలో 968 టీఎంసీల నీటి హక్కులకు రక్షణ కల్పించాలి. ఆ నీటిలో చుక్క కూడా ముట్టుకోవద్దు. జీసీ లింకులో మళ్లించే జలాల్లో 50 శాతం వాటా ఇవ్వాలి. ఇచ్చంపల్లి నుంచి నాగార్జునసాగర్ మీదుగా జీసీ లింకుకు కేంద్రం ఒప్పుకొన్నది. ఏ రాష్ట్రానికి ఎన్ని నీళ్లు అనేది నిర్ణయించింది.

# లకుమారపు మల్లయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కల్వకుంట్ల కవిత

దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ పట్టణానికి చెందిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు లకుమారపు మల్లయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నివాసంలో శుక్రవారం జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత స్వయంగా కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం మల్లయ్య తనతో అహర్నిశలు కృషి చేశారని తెలిపారు ఆయన జన్మదినం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. మాతో ఆయన ప్రయాణం సుదీర్ఘకాలం నుండి కొనసాగుతుందని పార్టీ



ఆదేశాలను దేవరకొండ నియోజకవర్గం లో విస్తృత పరుస్తున్నారని పేర్కొన్నారు. మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని అన్నారు . కల్వకుంట్ల కవిత సమక్షంలో జన్మదినం జరుపుకోవడం సంతోషాన్ని ఇచ్చింది లకుమారపు మల్లయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నివాసంలో తనను ప్రత్యేకంగా ఆహ్వానించి ఆమె స్వయంగా కేకును కోసి తినిపించి శుభాకాంక్షలు తెలియజేయడం తాను ఎన్నటికీ మర్చిపోలేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ నేనావత్ శివ నాయక్, తెలంగాణ యూనివర్సిటీల ఇన్చార్జి అశోక్ యాదవ్, సీనియర్ నాయకులు రూప్సింగ్ నాయక్ ,నల్ల మాస శ్రీకాంత్ గౌడ్, యూత్ నాయకుడు రాము తదితరులు పాల్గొని మల్లయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .

# జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులకు ఘన సన్మానం నియామకమైన గల్లా వెంకటేశ్వర్లు,పోతుల జ్ఞానయ్య.

నీలగిరి వార్త,హుజూర్ నగర్
రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గల్లా వెంకటేశ్వర్లు,పోతుల జ్ఞానయ్య జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులుగా నియామకమైనారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎండి.అజీజ్ పాషా ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోనూతనంగా ఎస్సీ,ఎస్టీ, విజిలెన్స్ కమిటీ ఏర్పాటు జరిగింది.ఈ కమిటీలో నియామకమైన గల్లా వెంకటేశ్వర్లు,పోతుల జ్ఞానయ్యకు శనివారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా శాలువాలు,పూల మాలలతో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గెల్లి రవి మాట్లాడుతూ జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులుగా నియామకం కావటం గర్వించదగ్గ విషయమని అన్నారు.జిల్లాలో ఉన్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించా లని,ఎల్లవేళలా పార్టీ సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు,గోట్టే రామయ్య, అట్లూరి హరిబాబు,నర్సింగ్ వెంకటేశ్వర్లు,ఎంపి అబ్దుల్ మజీద్ భాయ్,సమ్మెట సుబ్బరాజు,ముషం సత్యనారా యణ, కోలపూడి యోహాన్,తేజ సైదులు నాయక్, కోల నాగేశ్వరరావు,



పి.రామ్మూర్తి,బొడ్డు గోవిందరావు,కస్తాల దిల్,షేక్ బిక్కన్ సాబ్, కోలా మట్టయ్య,బంటు సైదులు,రాము రవి,రాములు,వీరబాబు,జ్యోతి,రజాక్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం చిరు వ్యాపారులకు 5 లక్షల రూపాయలు వడ్డీ లేని ఋణాన్ని అందచేయాలి

## ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్

నీలగిరి వార్త,హుజూర్ నగర్
రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లోని (పెట్టి వెండర్స్) రోడ్డు ప్రక్కన చిరు వ్యాపారులకు,కేంద్ర ప్రభుత్వం ఐదులక్షల రూపాయల వడ్డీలేని ఋణాన్ని వెంటనే అందించాలని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని వర్తక సంఘం మీటింగ్ హాల్లో హుజూర్ నగర్ పట్టణ చిరు వ్యాపారుల సమావేశం ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షుడు మద్దం నాగేందర్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యరగాని నాగన్న గౌడ్ మాట్లాడుతూ గత యూపీఏ ప్రభుత్వంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా చిరు వ్యాపారులకు స్వస్తియ యోజన పథకం ద్వారా రెండు



లక్షల ఋణాలను అందించే వారని,అట్టి ఋణాలను బిజెపి ప్రభుత్వం ముద్ర పథకం ద్వారా ప్రారంభించి దానిని పూర్తి స్థాయిలో అందించటంలో విఫలమవుతు ందని,అదే పథకాన్ని నేటి పరిస్థితుల వలన పేదల ఆర్థిక ఇబ్బందులు గుర్తించి వడ్డీ లేని ఋణంగా 5 లక్షల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు.పట్టణం లోని పేద కార్మికులకు అర్హులైన వారికి మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో రామస్వామి గట్టు వద్ద ఇండ్లు ఇప్పిస్తామని తెలిపారు.అనంతరం యూనియన్ సభ్యత్వం ఫండును ఆయా సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొం డగురవయ్య,బ్లాక్ అధ్యక్షుడు చిట్యాల అమర్నాథరెడ్డి, చింతకాయల రాము,లక్క వెంకన్న, రబ్బాని.మోహిను భాష,రమణ,రూప,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లపూడి ఎంపీపీ అభ్యర్థిగా రేసులో ఇండుగుల రామకృష్ణ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి
తాళ్లపూడి మండల రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకున్న ఈ పరిణామంలో, తాళ్లపూడి ఎంపీపీ అభ్యర్థిగా తాను బరిలో నిలవనున్నట్లు తాళ్లపూడి మండలం బిజెపి అధ్యక్షుడు ఇండుగుల రామకృష్ణ స్పష్టం చేశారు. కొవ్వూరులో జరిగిన బిజెపిపార్టీ సమావేశంలో ఆయన ఈ విషయాన్ని పార్టీ నాయకత్వానికి అధికారికంగా తెలియజేశారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిల్లలమర్రి మురళీకృష్ణతో పాటు పలువురు జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తాళ్లపూడి మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం శ్రమిస్తానని వెల్లడించారు. పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ తాళ్లపూడి అభివృద్ధికి కట్టుబడి ఉంటానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిల్లలమర్రి మురళీకృష్ణ మాట్లాడుతూ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులకు సముచిత ప్రాధాన్యత లభిస్తుందని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమర్థులైన అభ్యర్థులను బరిలో నిలిపి తాళ్లపూడి మండలంలో కమలం జెండాను ఎగరేస్తామని వారు ఈ సందర్భంగా విశ్వాసం వ్యక్తం చేశారు.



## బౌన్ సర్ క్షత్రియ సేవా కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న దుర్గామాత శరన్నవరాత్రులు

దేవరకొండ నీలగిరి వార్త, దేవరకొండ పట్టణంలోని బౌన్ సర్ క్షత్రియ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద శ్రీ దుర్గామాత శ్రీ సరస్వతి అవతారంలో దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా శుక్రవారం మహిళలు చిన్నారులు శ్రీ సరస్వతి దేవి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు నోటు బుక్స్ పెన్నులు అందించగా వేద పండితులచే పూజలు నిర్వహించారు .ప్రతిరోజు అమ్మవారి అలంకరణతో పాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి శ్రీ సాయి సన్నిధిలో మహాలక్ష్మీదేవి అవతారంలో అమ్మవారి దర్శనం



చింతపల్లి, దేవరకొండ నీల గిరి వార్త , చింతపల్లి శ్రీ సాయి సన్నిధిలో జరుగు తున్న శరన్నవరాత్రి ఉత్సవా ల్లో భాగంగా శనివారం శ్రీ మహాలక్ష్మీదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భం గా ఆలయంలో మహాల క్ష్మీదేవి హోమం, కుంకుమా ర్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.
అలాగే, శ్రీ సాయినాథుల వారి 108వ పుణ్యతిథి (సమాధి) ఉత్సవాలను పురస్కరించుకుని 108 కలశాలతో శ్రీసాయినాథులకు శుష్కఫలాలతో (డ్రై ఫ్రూట్స్) ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ విశేష పూజా కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తాయి. అనంతరం బంగారు లక్ష్మీ భగవతారిణి పార్వతీ కల్యాణం హరికథా గానం చేసి భక్తులను అలరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ సాయినాథుల వారి ఆశీస్సులు పొందారు.శ్రీ సాయి సన్నిధిలో నిర్వహించిన ఈ విశేష పూజలు, హరికథా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మహాలక్ష్మీదేవి అవతారంలో అమ్మవారి దర్శనం



దేవరకొండ నీలగిరి వార్త దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతు న్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శ్రీ మహాలక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్ల నాయక్ శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు రూప్ల నాయక్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. నీల రవికుమార్ ను సైతం శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రూప్ల నాయక్ మాట్లాడుతూ, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రుల సందర్భంగా విశేష పూజలు అందుకుంటున్న దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీల రవికుమార్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శి మృతి

పంది అడ్డురావడంతో అదుపుతప్పిన బైక్.. అక్కడికక్కడే దుర్మరణం



చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి అక్టోబర్ 17:
చండూరు మండలం పుల్లెంల గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీపతి అంజయ్య (46) రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. శనివారం విధులు ముగించుకుని బైక్‌పై స్వగ్రామమైన చల్మారెడ్డి గూడెం వెళ్తుండగా ఎస్ఎల్‌బీసీ సమీపంలో రోడ్డుపై పంది అడ్డురావడంతో ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో అంజయ్య అక్కడికక్కడే మృతిచెందారు.అంజయ్య మృతితో సహచర ఉద్యోగులు, అధికారులు విషాదంలో మునిగిపోయారు. ఆయన మృతిపట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. అంజయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

## కంఠమణి విజయలక్ష్మి ఎన్నికల ప్రచారం మహిళల నుంచి అపూర్వ స్పందన



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి, కొవ్వూరు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కంఠమణి రామకృష్ణ సతీమణి కంఠమణి విజయలక్ష్మి శనివారం ఉత్సాహభరిత వాతావరణంలో తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. పట్టణంలోని 5వ వార్డులో మద్దుల కృష్ణారావు నివాసం వద్ద నుండి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. తొలి రోజు ప్రచారానికే స్థానిక ప్రజల నుంచి, ముఖ్యంగా మహిళల నుంచి ఊహించని స్థాయిలో అపూర్వ స్పందన లభించింది. ప్రచారంలో భాగంగా ఆమె ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. స్థానికుల సమస్యలను ఓపికగా వింటూ, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, కొవ్వూరును అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీనిచ్చారు. కంఠమణి విజయలక్ష్మి ప్రజలతో మమేకమయ్యే తీరు, ప్రజాసేవపై ఆమెకు ఉన్న నిబద్ధతను చూసి ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పట్టారు. మహిళలు స్వచ్ఛందంగా కదిలి వచ్చి ఆమెకు ఘన స్వాగతం పలికారు. విజయలక్ష్మి గెలుపుతో కొవ్వూరు మరింత అభివృద్ధి చెందుతుందని, పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుతాయని ప్రచారంలో పాల్గొన్న ప్రజలు, మహిళలు ధీమా వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలి: రత్నకుమారి



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేలా సిబ్బంది అందరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పకుండా పాటించాలని నియోజకవర్గ ప్రత్యేకధికారిణి కే. రత్నకుమారి స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల సిబ్బంది కోసం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఎన్నికల విధుల్లో ఎవరికైనా ఎలాంటి సందేహాలు తలెత్తితే పై అధికారులతో చర్చించి నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద కల్పించాల్సిన వసతులు, రూట్ ఆఫీసర్ల నియామకం, వారి విధులతో పాటు ఎన్నికల సామాగ్రి పంపిణీ, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన (స్క్రూట్నీ) తదితర కీలక అంశాలపై సిబ్బందికి సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిణి ఎస్. జయలక్ష్మి, తాళ్లపూడి తహసీల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంపీడీఓ బి. అమ్మిరాజు, డిప్యూటీ ఎంపీడీఓ కృష్ణ వీరన్న, వివిధ గ్రామ సచివాలయాల కార్యదర్శులు, వీఆర్వోలు మరియు ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మైతాఫ్ ఖాన్ గూడ లో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు

**గ్రామ సర్పంచ్ తెలుగు దుర్గయ్య ఉపసర్పంచ్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

నవాబుపేట్ మండల పరిధిలోని మైదాపిఖాన్ కూడా గ్రామంలో బతుకమ్మ పండుగ వేడుకలను గ్రామ సర్పంచ్ తెలుగు దుర్గయ్య ఉపసర్పంచ్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతికంగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలతో సందడి చేశారు తెలంగాణ జానపద గీతాలు ఆలపిస్తూ ఆడుతూ బతుకమ్మ సంబరాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు పూలతో అలంకరించిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి మహిళలు ఆటపాటలు పండగ సందడి గ్రామాలలో పండుగ శోభను తీసుకొచ్చాయి.

# అంబరాన్నంటిన రాచకొండ బతుకమ్మ సంబరాలు!

**చందూరులో ఇవల్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**

**ఫ్లోరోసిస్ నిర్మూలనకు పోరాటం కొనసాగిస్తాం: ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్**

**శివన్నగూడెం రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తి చేయాలి**



చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 17: రాచకొండ బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. చండూరులో ఇవల్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగను మహిళలు ఉత్సాహంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో తరలివచ్చి ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ పాటలతో వేడుకల ప్రాంగణం మార్మోగింది. మహిళల కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఇవల్వ్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు మన సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెబుతుందన్నా రు. ఇలాంటి వేడుకలను నిర్వహించడం ద్వారా సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించవచ్చని పేర్కొన్నారు.

ఫ్లోరోసిస్ నిర్మూలనే లక్ష్యం

ఫ్లోరోసిస్ సమస్య నిర్మూలన కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగిస్తామని భాస్కర్ స్పష్టం చేశారు. ఫ్లోరోసిస్ బాధితులకు న్యాయం జరగడంతో పాటు ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందే వరకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. సంబంధిత అధికారులు ఈ దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలి

మునుగోడు ప్రాంత రైతులకు సాగునీరు అందించేందుకు శివన్నగూడెం రిజర్వాయర్ కీలకమని భాస్కర్ పేర్కొన్నారు. రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతంలో వ్యవసాయానికి ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, అధికారులు రిజర్వాయర్ పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఇవల్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఉత్సాహాన్ని నింపాయి. సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ మహిళలు వేడుకల్లో పాల్గొన్నారు. పూల పండుగను ఘనంగా నిర్వహించడంతో చండూరులో పండుగ సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏదుల నుంచే డిండి ప్రాజెక్టుకు నీళ్లు!

**క్యాబినెట్ తీర్మానాన్ని అమలు చేయాలి మంత్రి జూపల్లికి కాంగ్రెస్ నేత జక్కలి ఐలయ్య విజ్ఞప్తి**



గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 17: ఫ్లోరైడ్ మహమ్మారితో దశాబ్దాలుగా అల్లాడుతున్న మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల ప్రజలకు తాగు, సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్ కోరారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏదుల రిజర్వాయర్ నుంచే డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించాలని, ఈ మేరకు క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావుకు విజ్ఞప్తి చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డిండి ప్రాజెక్టు రిజర్వాయర్ల నిర్మాణ పనులు ప్రారంభించినా, నీటిని ఎక్కడి నుంచి తీసుకురావాలనే దానిపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏదుల రిజర్వాయర్ నుంచి నీటిని అందించేందుకు హెడ్‌వర్క్స్, టన్నెల్, కాలువల నిర్మాణానికి రూ. 1,800 కోట్లు మంజూరు చేయడం హర్షణీయమన్నారు.

?ప్రత్యామ్నాయాల పేరుతో జాప్యమెందుకు?

?ఇటీవల డిండి ప్రాజెక్టును రద్దు చేయాలనే డిమాండ్లు, శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి నీటిని తరలించాలనే ప్రతిపాదనలు తెరపైకి రావడం ఆందోళన కలిగిస్తోందని ఐలయ్య యాదవ్ పేర్కొన్నారు. వివిధ ప్రత్యామ్నాయాలపై సర్వేలు, సాంకేతిక పరిశీలనలు చేసిన తర్వాతే ఏదుల రిజర్వాయర్ నుంచి నీటిని తరలించే నిర్ణయం తీసుకున్నారని గుర్తుచేశారు. రెండు జిల్లాల మధ్య జలవివాదాలకు తావివ్వకుండా ప్రభుత్వం ఇప్పటికే తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండాలని కోరారు. ?అవసరమైన భూసేకరణ చేపట్టి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, డిండి ఎత్తిపోతల పథకాన్ని త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు పూర్తయితే ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాల ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందుతాయని ఆయన పేర్కొన్నారు.

# బి.ఎన్.ఆర్. కాలనీ మండపం వద్ద ఘనంగా కుంకుమ పూజ

**భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన.. విశేషంగా హాజరైన మహిళా భక్తులు**




దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ: పట్టణంలోని బి.ఎన్.ఆర్. కాలనీలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి. శరన్నవరాత్రుల్లో భాగంగా శనివారం కాలనీలోని అమ్మవారి మండపం వద్ద మహాలక్ష్మి అవతారంలో కొలువుదీరిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమార్చనను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి నామస్మరణలు, భజనలు, కీర్తనలతో మండపం పరిసరాలు భక్తిమయంగా మారాయి. శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారిని మహాలక్ష్మి రూపంలో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. పూజల అనంతరం మహిళలు సంప్రదాయబద్ధంగా కుంకుమ పూజలో పాల్గొని అమ్మవారికి కుంకుమ సమర్పిస్తూ తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ప్రార్థించారు. మహిళలు భక్తిపారవశ్యంతో నిర్వహించిన కుంకుమార్చన ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాలనీలోని వందలాది మంది మహిళలు, భక్తులు ఈ పూజా కార్యక్రమానికి హాజరయ్యారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించడంతో పాటు భజనలు, కీర్తనలు ఆలపిస్తూ భక్తిని చాటుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారికి నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళల సమష్టి భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం కాలనీలో ఆధ్యాత్మిక సందడిని నింపింది.

తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు

శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని నిర్వాహకులు తెలిపారు. నవరాత్రుల్లో భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆరాధించడం వల్ల కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కాలనీలోని అమ్మవారి మండపం వద్ద ఉదయం ప్రత్యేక పూజలు, సాయంత్రం భజనలు, కీర్తనలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. నవరాత్రి ఉత్సవాల ద్వారా కాలనీవాసుల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందడంతో పాటు మహిళలు, యువత, స్థానిక ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత బలపడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. భక్తుల సహకారంతో ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన 19వ వార్డు కౌన్సిలర్

నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన 19వ వార్డు కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని ప్రార్థించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి రజిని, పానుగంటి వనజ, మిరియాల భాను, వీరమల్ల యమున, వనం లత, వనం హర్షిత తదితర మహిళలు పాల్గొన్నారు. అలాగే బి.ఎన్.ఆర్. యూత్ కమిటీ సభ్యులు వనం సాయి, తవిటి శ్రీకాంత్, మహేష్, తేజ, వెంకటేష్, బన్నీ, సన్నీ, యశ్వంత్ తదితరులు పాల్గొని కార్యక్రమ నిర్వహణలో సహకరించారు. మొత్తంగా బి.ఎన్.ఆర్. కాలనీలో నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమం భక్తుల సందడి, మహిళల సమష్టి భాగస్వామ్యం, భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అమ్మవారి ఆశీస్సులతో కాలనీవాసులందరికీ సుఖసంతోషాలు కలగాలని భక్తులు ఆకాంక్షించారు.

# మియాపూర్, చందానగర్‌లో శ్రీదేవి శరన్నవరాత్రి దసరా ఉత్సవాలు..

## పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్..



శేరిలింగంపల్లి నీలగిరి వార్త.. మియాపూర్ , చందానగర్ శ్రీ దేవి శరన్నవరాత్రి దసరా ఉత్సవాలను పురస్కరించుకుని మియాపూర్ హెచ్ఎమ్‌టీ స్వర్ణపురి కాలనీతో పాటు చందానగర్‌లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాల్లో యలమంచి ఉదయ్ కిరణ్ , యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఛైర్మన్, పాల్గొన్నారు.మియాపూర్ మక్తా మహబూబ్‌పేట్ డివిజన్ పరిధిలోని హెచ్ఎమ్‌టీ స్వర్ణపురి కాలనీలో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాలకు కమిటీ సభ్యులు రాకేష్, నవీన్ ల ఆహ్వానం మేరకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జగన్మాత శ్రీ దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.అదేవిధంగా చందానగర్‌లో కట్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీదేవి శరన్నవరాత్రి దసరా ఉత్సవాలకు ఆయన ఆహ్వానం మేరకు హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతి సమర్పించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు మానవత్వం, సోదరభావం, దాతృత్వం, పరస్పర సహకారానికి ప్రతీకలని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు యలమంచి ఉదయ్ కిరణ్ ని శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో వీరేంద్ర గౌడ్, రవీందర్ రెడ్డి, రాంచందర్ గౌడ్, రవికుమార్, మధు, నర్సింగ్, శరత్, కామినేని వాసు, రాధాకృష్ణ, వంశీ, ప్రవీణ్, సతీష్, శశి తదితరులతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు, యూత్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ పెద్దలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జగన్మాత శ్రీ దుర్గాదేవి దివ్య ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శాంతి, సమృద్ధి వెల్లివిరియాలని యలమంచి ఉదయ్ కిరణ్ ఆకాంక్షించారు.

# ఉద్యోగస్తుల కోసం పోరాడే యోధుడు దారం శ్రీనివాస్ రెడ్డి



కరీంనగర్ ప్రతినిది నీలగిరి వార్త ఉద్యోగుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే నాయకుడిగా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డిని అభివర్ణిస్తూ ప్రత్యేక కథనం.ఉద్యోగుల సమస్యలు ఎదురైనప్పుడు వారి పక్షాన నిలబడి, వారి గొంతుకగా మారి న్యాయమైన హక్కుల సాధన కోసం పోరాడే నాయకత్వం ఎంతో అవసరం. ఉద్యోగుల ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, ఉద్యోగుల్లో ఐక్యతను పెంపొందించడం వంటి అంశాలు ఉద్యోగ సంఘాల నాయకుల బాధ్యతల్లో కీలకమైనవి.ఈ నేపథ్యంలో దారం శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ అనే లక్ష్యాలతో ముందుకు సాగుతున్న నాయకుడిగా గుర్తింపు పొందాలని ఉద్యోగులు ఆకాంక్షిస్తున్నారు. ఉద్యోగులకు న్యాయం జరిగేలా కృషి చేయడం, వారి సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించడం, హక్కుల సాధనలో సంఘటిత పోరాటానికి ప్రాధాన్యత ఇవ్వడం ఉద్యోగ సంఘాల విజయానికి పునాది.ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా, వారి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగినప్పుడే యూనియన్‌పై ఉద్యోగుల్లో విశ్వాసం మరింత బలపడుతుంది. ఉద్యోగుల ఐక్యతే బలం.. వారి హక్కుల పరిరక్షణే నిజమైన నాయకత్వానికి నిదర్శనం.ఉద్యోగుల గొంతుకగా.. హక్కుల సాధనలో ముందడుగుగా.. దారం శ్రీనివాస్ రెడ్డి మరింత సేవలందించాలని ఉద్యోగులు ఆశిస్తున్నారు.

# శ్రీ కనకదుర్గ దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన.

## వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ .



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని శ్రీ కనకదుర్గ దేవాలయంలో 7 వ రోజు సరస్వతి మాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ దాదాపు చాలా మంది భక్తులు మహా అన్న ప్రసాద వితరణ స్వీకరించినట్లు తెలిపారు.లోక కళ్యాణ కోసం కనకదుర్గ దేవాలయంలో చండీ హోమం ప్రత్యేక పూజలు అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సర్వరియా సురేష్ కుమార్ ,పప్పు, వేణు, సింగరి కొండ వెంకటేశ్వర్లు, కొప్పుల సరోజన, కొంక వెంకటేశ్వరరావు, జంగం ప్రభాకర్ ,గూడ శారద, అర్చకులు నాని శర్మ,వంశీ శర్మ. రాజారామ్ శర్మ. రాఘవేంద్ర శర్మ భక్తులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# 6వ వార్డులో దుర్గామాత పూజా కార్యక్రమంలో పాల్గొన్న 5వ వార్డు కౌన్సిలర్ శ్రీకన్య సేవానాయక్

## అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కౌన్సిలర్..

## ఘనంగా సన్మానించిన 6వ వార్డు దుర్గామాత కమిటీ సభ్యులు

దేవరకొండ నీలగిరి వార్త దేవరకొండ పట్టణంలోని 6వ వార్డులో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన దుర్గామాత విగ్రహ పూజా కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ శ్రీకన్య సేవానాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ పూజా కార్యక్రమంతో వార్డులో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీకన్య సేవానాయక్ అమ్మవారిని దర్శించుకుని ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని, పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించారు.

కౌన్సిలర్‌కు ఘన సన్మానం

దుర్గామాత పూజా కార్యక్రమానికి హాజరైన 5వ వార్డు కౌన్సిలర్ శ్రీకన్య సేవానాయక్‌ను 6వ వార్డు దుర్గామాత కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు గౌరవపూర్వకంగా స్వాగతం పలికి తమ అభిమానం, ఆత్మీయతను చాటుకున్నారు. వార్డులో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో కౌన్సిలర్ పాల్గొనడం పట్ల కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే దుర్గా మాత పూజా కార్యక్రమాలు ప్రజల్లో ఐకమత్యాన్ని, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు సంప్ర దాయాలు, సంస్కృతిని పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు



ప్రజల మధ్య ఆత్మీయ సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. దేవరకొండ పట్టణంలో నిర్వహించే పండుగలు, పూజా కార్యక్రమాలు ప్రజలను ఒకచోట చేర్చి భక్తిభావాన్ని పెంపొందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో 6వ వార్డులో నిర్వహించిన దుర్గామాత పూజా కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ శ్రీకన్య సేవానాయక్ పాల్గొనడం, కమిటీ సభ్యులు ఆమెను సన్మానించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# మార్కండేయ స్వామి దేవాలయంలో దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

## శరన్నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు.

## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా.. ఇచ్చిన హామీలను మార్చిలోగా నెరవేరుస్తా: ఎమ్మెల్యే

## ఎమ్మెల్యేను పూర్ణకుంభంతో ఆహ్వానించి ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ

దేవరకొండ, నీలగిరి వార్త:దేవరకొండ పట్టణం లోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగు తున్నాయి. ఈ సందర్భంగా శనివారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆలయాన్ని సందర్శించి శ్రీ మార్కండేయ స్వామివారిని, దుర్గామాత అమ్మవారిని దర్శించుకు న్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గోత్రనామాలతో ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. శరన్నవరాత్రుల పవిత్ర సందర్భంలో ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొనడంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఎమ్మెల్యేను ఆత్మీయంగా ఆహ్వానించి స్వాగతం పలికారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా ఎమ్మెల్యే బాలు నాయక్

అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ.. దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయ అభివృద్ధికి సంబంధించి గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

దేవాలయ అభివృద్ధి పనులకు సంబంధించి ఈ ఏడాది మార్చిలోగా నిధులు మంజూరు చేయించి, హామీ ఇచ్చిన పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దేవాలయాల అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం అవసరమని పేర్కొంటూ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు.

దేవాలయాల అభివృద్ధి అనేది కేవలం నిర్మాణాలకు మాత్రమే పరిమితం కాకుండా, ఆధ్యాత్మిక సంప్రదాయాలను పరిరక్షించడం, భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పించడం వంటి అంశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు.

ఎమ్మెల్యేకు పద్మశాలి కుల బాంధవుల కృతజ్ఞతలు

ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు వనం జగదీశ్వర్ మాట్లాడుతూ.. శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయ అభివృద్ధికి ఎమ్మెల్యే బాలు నాయక్ గతంలోనూ పలుమార్లు నిధులు అందించి సహకరించారని తెలిపారు. దేవాలయ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని పద్మశాలి కుల బాంధవులు గుర్తిస్తున్నారని పేర్కొన్నారు.దేవాలయ అభివృద్ధికి సహకరిస్తూ, ఆలయ అవసరాలపై సానుకూలంగా స్పందిస్తున్న ఎమ్మెల్యేకు పద్మశాలి కుల బాంధవుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులోనూ దేవాలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని కోరారు.

దేవాలయ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం అభినందనీయం

దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి అవసరమైన నిధులు, ఇతర సహకారంపై ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు.



దేవాలయాలు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకలుగా నిలుస్తాయని, వాటి అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీలు, భక్తులు సమన్వయంతో పనిచేయడం అవసరమని వారు అభిప్రాయపడ్డారు. దేవాలయ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయితే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం

ప్రత్యేక పూజల అనంతరం శ్రీ దుర్గామాత అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు తీర్థప్ర సాదాలు అందజేసి అమ్మవారి ఆశీస్సులు అందిం చారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న ఒదుకు కమిటీ సభ్యులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. శరన్నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మికతతో పాటు దేవాలయ అభివృద్ధి అంశానికి ప్రాధాన్యతనిచ్చింది. ఆలయ అభివృద్ధికి సంబంధించి ఎమ్మెల్యే ఇచ్చిన హామీలపై భక్తులు, పద్మశాలి కుల బాంధవులు ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు సిరిపోతు శ్రీరాములు, ఆలయ కమిటీ అధ్యక్షుడు వనం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి మసన మణిదీప్, కోశాధికారి చేరిపల్లి యల్లయ్య, దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, ఏలే యాదయ్య, రావిరాల వీరయ్య, ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం

## ఐదో రోజు భిక్షాటన కార్యక్రమం.

నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతి నిది నవాబ్ పేట్ మండలం

ఎన్‌హెచ్‌ఎం (జాతీయ ఆరోగ్య మిషన్) ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించాలని, తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు ఐదో రోజు భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు.

ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వారి సేవలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో తొమ్మిది డిమాండ్లను ప్రభుత్వం ముందుంచామని, వాటిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నిర్లక్ష్యం చేయకుండా, వారికి తగిన ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా జేఏసీ అధ్యక్షుడు మహేష్ , డాక్టర్ సౌమ్య, డాక్టర్ మాధురి, డాక్టర్ శివ, డాక్టర్ సౌమ్య హైదర్,




రాము గౌడ్, కృష్ణకాంత్ రాజు, ఆనంద్, శ్రీనివాస్ తదితరులతో పాటు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించి, వారి సమస్యలను పరిష్కరిం చాలని నాయకులు డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

## ప్రకృతి పండుగ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయా లకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను నగర మహిళలందరూ ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న ఆకాంక్షించారు. ప్రకృతిని పూలతో పూజిస్తూ, మహిళల ఐక్యతను చాటిచెప్పే బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా సంతోషాలు, సౌభాగ్యాలు నింపాలని, తెలంగాణ సంస్కృతి వైభవం తరతరాలకు కొనసాగాలని ఆయన ఆకాంక్షిస్తూ మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

## పాత వస్తువుల బహిరంగ వేలంపాట నిర్వహణ .



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో పాడైపోయిన పాత సామగ్రి విక్రయానికి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం బహిరంగ వేలంపాట నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ రాయల ప్రభాకర్ రావు నేతృత్వంలోని కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలంలో సుమారు 40 మంది వ్యాపారులు పాల్గొన్నారు. వరంగల్ ఆటోనగర్‌కు చెందిన పటేల్ ఖాన్ పాత సామగ్రిని రూ. 7,30,000 లకు వేలంపాట లో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) సురేష్, ఏసీపీ (ఏఆర్) సురేంద్ర, అంతయ్య , ఆర్ఐ స్పర్జన్ రాజ్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆడబిడ్డలందరికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

ఎంపీ వద్దిరాజు రవిచంద్ర.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
సద్దుల బతుకమ్మ పర్వదినం సందర్భం గా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ఆడబిడ్డలందరికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన ఈ పండుగ సందర్భంగా ఆడబిడ్డలు ప్రకృతిని,పువ్వులను, గౌరమ్మను ఆరాధిస్తారని, బంధుమిత్రులతో కలిసి ఇష్టంగా, ఉత్సాహంగా, సంతోషంగా జరుపుకుంటారన్నారు. ఈ పండుగ చివరి రోజు తొమ్మిదవ రోజున ఆడబిడ్డలు తంగేడు,గునుగు,గుమ్మడి, బంతి,చామంతి తదితర తీరొక్క పూలతో ఆడబిడ్డలు బతుకమ్మలను ఆకర్షణీయంగా పేర్చి పిల్లాపాపలతో కలిసి ఆడిపాడుతా రన్నారు. అనాదిగా ఎంతో విశిష్టత కలిగిన ఈ పండుగ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు అద్దం పడుతుందని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు. మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమం సందర్భంగా బతుకమ్మ పండుగ ప్రజలను మరింత ఐకమత్యంతో ముందుకు నడిపించిందని ఆయన చెప్పారు. కేసీఆర్ పాలనలో ఈ పండుగను అధికారికంగా జరిపించారని,మరింత ప్రాచుర్యం తీసుకువచ్చారని.. ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించడంతో ప్రఖ్యాత “ఆక్స్ ఫర్డ్”డిక్షనరీలో “బతుకమ్మ”పదం చేర్చబడిందని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఈ విశిష్టమైన పండుగ సందర్భంగా రాష్ట్రంలోని లోని మహిళామణులు, దేశవిదేశాల్లో స్థిరపడిన, నివసిస్తున్న తెలంగాణ ఆడబిడ్డలందరికి ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## బెస్తంచెరువు చెరువు వద్ద సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను.

కమిషనర్ వెంకన్న తో కలిసి పరిశీలించిన.

మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. బెస్తంచెరువు వద్ద జరిగే సద్దుల బతుకమ్మ పండుగకు కార్పొ రేషన్ పరంగా అన్ని ఏర్పాట్లను చేయాలని జిడబ్ల్యుఎంసీ కమిష నర్ టి వెంకన్న ను 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ కోరారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని బెస్తం చెరువు వద్ద చేస్తున్న పనులను కార్పొరేషన్ కమిషనర్ టి వెంకన్న గారితో కలిసి 42 వడివిజన్ మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ పరిశీలించినారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ పండుగకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, పూర్తిస్థాయిలో లైటింగ్ తో పాటు సౌండ్ సిస్టం లను ఏర్పాటు చేయాలని కమిషనర్ ను కోరారు. చెరువు చుట్టూ ప్రమాదవశాత్తు చెరువులో పడకుండా ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ వారిచే తాత్కాలిక ఫెన్సింగ్ తో పాటు భారీ కేడింగ్ ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. కమిషనర్ టి వెంకన్న మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చేస్తున్న పనులను ఆదివారం మధ్యాహ్నం వరకు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినారు. బతుకమ్మ ఆడుకోవడానికి వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంజయ్, ఎం హెచ్ వో డాక్టర్ రాజేష్, డి ఈ సురేష్, ఎలక్ట్రికల్ డి ఈ సంతోష్, ఏఈ లు వరుణ్, గఫూర్, శానిటరీ ఇన్స్పెక్టర్ భీమయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ వేణు లతోపాటు కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మండల నరసింహారాములు అధికారులు, మున్సిపల్ జవాన్లు ప్రశాంత్, శ్రీధర్, కృష్ణ, ప్రణీత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన గంజి లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు

నేత్రదానం చేసి మరొకరికి చూపునిచ్చే మహత్తర నిర్ణయం

తల్లి మరణించిన విషాదంలోనూ నేత్రదానానికి ముందుకొచ్చిన కుటుంబ సభ్యులు

మరణానంతరం కూడా మరొకరి జీవితంలో వెలుగులు నింపే అవకాశం



నల్లగొండ నీలగిరి వార్తనల్లగొండ జిల్లా, నల్లగొండ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన గంజి లక్ష్మమ్మ నేత్రదానం ద్వారా మానవత్వానికి ప్రతీకగా నిలిచారు. శుక్రవారం రాత్రి గుండెపోటుతో ఆమె ఆకస్మికంగా మృతి చెందగా, పుట్టెడు దుఃఖంలో ఉన్నప్పటికీ ఆమె కుటుంబ సభ్యులు నేత్రదానానికి ముందుకు వచ్చి ఆదర్శంగా నిలిచారు. తమ తల్లి మరణించిన బాధలోనూ ఆమె నేత్రాలు మరొకరికి చూపునివ్వడానికి ఉపయోగప డతాయనే ఆశయంతో కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం పలువురికి స్ఫూర్తిదా యకంగా నిలిచింది.

కుటుంబ సభ్యుల అంగీకారంతో నేత్రాల సేకరణ

గంజి లక్ష్మమ్మ మరణించిన మరణించడంతో హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ అగర్వాల్ ఐ బ్యాంక్ ప్రతినిధులను కుటుంబ సభ్యులు మరణానంతరం నేత్రాలను దానం చేయడం ద్వారా చూపు సమస్యలతో బాధపడుతున్న వారికి సహాయం చేసే అవకాశం ఉంటుందని గుర్తించి నేత్రదానాన్ని చేయాలనుకున్న లక్ష్మమ్మ కుమారుడు మురళితో పాటు ఇతర కుటుంబ సభ్యులు తమ తల్లి నేత్రాలను దానం చేసేందుకు అంగీకరించారు. తీరని దుఃఖంలో ఉన్నప్పటికీ, తమ తల్లి నేత్రాలు మరొకరి జీవితంలో వెలుగులు నింపేందుకు ఉపయోగపడతా యనే మంచి ఉద్దేశంతో వారు ఈ నిర్ణయం తీసుకున్నారు. కుటుంబ సభ్యుల అంగీకారం అనంతరం డాక్టర్ అగర్వాల్ ఐ బ్యాంక్ ప్రతినిధులు అవసరమైన వైద్య ప్రక్రియ ద్వారా లక్ష్మమ్మ నేత్రాలను సేకరించారు. ఈ విధంగా లక్ష్మమ్మ మరణానంతరం కూడా మరొకరికి ఉపయోగపడే అవకాశం కల్పిస్తూ ఆమె కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటుకు న్నారు.

నేత్రదానం.. మరొకరి జీవితంలో వెలుగులు నింపే అవకాశం

నేత్రదానం అనేది మరణానంతరం ఇతరులకు చూపు కల్పించే అవకాశాన్ని అందించే గొప్ప సేవ. చూపు సమస్యలతో బాధపడుతున్న వారికి నేత్రదానం ద్వారా సహాయం అందించవచ్చనే అవగాహన సమాజంలో మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా నేత్రదానం ప్రాముఖ్యతను వివరించిన ఐ బ్యాంక్ ప్రతినిధులు, మరణించిన వ్యక్తి నేత్రాలను దానం చేయడం ద్వారా అర్హులైన వారికి చూపు పొందే అవకాశాన్ని కల్పించవచ్చని పేర్కొన్నారు. నేత్రదానంపై ప్రజల్లో అవగాహన పెరిగితే మరింతమంది ఈ సేవకు ముందుకు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు.

విషాదంలోనూ ఆదర్శంగా నిలిచిన కుటుంబం

కుటుంబంలో ఒకరిని కోల్పోవడం ఎవరైనా తట్టుకో లేని విషాదం. అలాంటి సమయంలోనూ తమ తల్లి నేత్రాలను దానం చేయడానికి ముందుకొచ్చిన గంజి లక్ష్మమ్మ కుటుంబ సభ్యుల నిర్ణయం పలువురి ప్రశంసలు అందుకునేలా ఉంది. మానవత్వం, సేవాభావం, ఇతరుల జీవితాల్లో వెలుగు నింపాలనే ఆలోచనకు ఈ ఘటన ఉదాహరణగా నిలిచింది. గంజి లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ నిర్ణయం నేత్రదానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు దోహదప డుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మరణానంతరం కూడా ఇతరులకు సహాయపడే అవకాశం ఉందనే సందేశాన్ని ఈ ఘటన సమాజానికి అందిస్తోంది. నేత్రదానం మహాదానం.. మన మరణానంతరం కూడా మరొకరి జీవితంలో వెలుగులు నింపే అవకాశం. గంజి లక్ష్మమ్మ కుటుంబ సభ్యుల నిర్ణయం ప్రతి ఒక్కరిలో సేవాభావాన్ని, మానవ త్వాన్ని పెంపొందించాలని ఆకాంక్షిద్దాం.

## అత్యంత ప్రమాద దశలో ప్రజాస్వామ్యం

ప్రముఖ కవి, రచయిత ఎన్ తిర్మల్

నియంతృత్వంపై విరుచుకు పడ్డ కవితా స్వరాలు



ఖమ్మం రూరల్, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 17: ప్రజాస్వామ్యం అత్యంత ప్రమాద దశలో ఉందని ప్రముఖ రచయిత, సీనియర్ జర్నలిస్టు ఎన్. తిర్మల్ ఆంద ోళన వ్యక్తం చేశారు. కవి బుక్కా సత్యన్నారాయణ అధ్య క్షతన శనివారం సాయంత్రం రూరల్ మండలం పల్లె గూడెంలో వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన “ప్రజాస్వామ్యమా వర్ధిల్లు !”అనే అంశం పై జరిగిన కవి సమ్మేళనం ప్రారంభించి, ఆయన ప్రసంగించారు. అంతర్జాతీయంగా ప్రజాస్వామ్య సూత్రాలు ఉల్లంఘన చేసి ప్రపంచ పోలీసులాగా వ్యవహరిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంపు పచ్చి ప్రజాస్వామ్య వ్యతిరేకిగా యుద్ధోన్మాదిగా వ్యవహరిస్తూ ప్రపంచ దేశాలప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. జాతీయంగా ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాధ ఘంటికలు కనిపిస్తున్నాయని అన్నారు. జంతర్ మంతర్ లాంటి ప్రదేశాల్లో నిరసన తెలిపే హక్కును కాలరాయడం చూస్తే ఈ దేశంలో ప్రజాస్వామ్యం ఉందా అనిపిస్తుంది. స్వతంత్ర వ్యవస్థలను భ్రష్టు పట్టించి పాలకులు తమ రాజకీయ చదరంగంలో పావులుగా మార్చుకొని ప్రజాస్వామ్య హననానికి పాల్పడుతున్నాయన్నా రు. ఓటును సరళీకరణ చేయాలసిన ఎన్నికల కమిషన్ యస్ ఐఆర్ పేరుతో సంక్లిష్టం చేసిందని అన్నారు.

రాష్ట్రంలో సైతం అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రజల సమస్యలు గాలికి వదిలి అవినీతి, చీకటి కథల్లో మునిగి తేలుతున్నాయి, ప్రజాస్వామ్య హననం నుండి భవిష్యత్తు తరాలను కాపాడుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. వికాసవేదిక గౌరవ సలహాదారు సృజన్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక, రాజకీయ,ఆరోగ్యం, సామాజికరిత్యా ప్రజాస్వామ్య హననం జరుగుతుందన్నారు. వికాసవేదిక రాష్ట్ర కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ కవులుగా మనం ప్రజాఉద్యమాలకు అండదండగా ఉండి ప్రజాస్వామ్య పరిరక్షణ బాధ్యత తీసుకొనక పోతే భవిష్యత్తుతరాలు ప్రమాదంలో పండుతాయన్నారు.”నా ఉనికి ఎక్కడ?”అన్న కవితతో కవి సమ్మేళనం ప్రారంబించి ప్రజాస్వామ్యం గాడి తప్పిన వైనం వివరించారు. బాలకవి జోసాయి తన కవితా శీర్షిక “ప్రజాస్వామ్యం వర్ధిల్లు”కవితా చదివి వినిపించారు. కవి రాజేంద్ర “నిష్పాక్షికంగా” అనే శీర్షిక నా రాసిన కవితలో పాలకుల నియంతృత్వాన్ని ప్రజలు తుడిచి పెడతారన్నారు. కవి యస్కే.సలాం తన కవిత “ప్రజాస్వామ్యమా వర్ధిల్లు”అనే కవితలో ధనస్వామ్యం ప్రజాస్వామ్యంకు ప్రమాదమని తన కవితలో వివరించారు. యువరఛయిత గుడిసె రాజశేఖర్ తన కవిత”ఉదయిస్తూనే ఉన్న”అన్న కవితలో వివక్షతో కనీసం హక్కులు హరిస్తున్నారని అన్నారు. ఈకవి సమ్మేళనం లోకవి మోహియుద్దీన్ ,పంజాల ఐలయ్య, కొత్తపల్లి కృష్ణారావు, గరిడేపల్లి శోభనాద్రి,మందులు వీరభద్రం,చింత మళ్ళీ సునీత, రెంటాల చిన్న హుస్సేన్,తిరునగరి శ్రీనివాస్,యానిమేషన్ గండ్లరాజెందర్ తదితరులు ప్రజాస్వామ్యంపై కవితలు వినిపించారు. సభలోవికాసవేదిక సభ్యులు మల్లయ్య, రాజయ్యలు ఓటు చైతన్యం వివరిస్తూ పాటలు పాడారు.

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సద్దుల బతుకమ్మ.

సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన .

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యంగా ఆడబిడ్డలకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని, ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ మన రాష్ట్ర ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెబుతుందని ఎంపీ పేర్కొన్నారు. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ ఆడబిడ్డలు ఆటపాటలతో, ఆనందోత్సాహాల మధ్య సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సద్దుల బతుకమ్మ ప్రతి ఇంటా సంతోషాల సిరులు కురిపించాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని, తెలంగాణ సంస్కృతి వైభవం కలకాలం పరిఢవిల్లాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు.

## రెండు బంగారు పతకాలతో సత్తా చాటిన చరణ్ గౌడ్

జాతీయస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు అర్హత

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 17: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 15న ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి 20వ జాతీయ అంతర్ జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో వేములకొండ చరణ్ గౌడ్ ప్రతిభ కనబరిచాడు. పెంటాథ్లాన్, 80 మీటర్ల హర్డిల్స్ పోటీల్లో పాల్గొని రెండు బంగారు పతకాలు సాధించాడు. ఈ విజయంతో జాతీయస్థాయి(నేషనల్ ) జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించాడు. వికారాబాద్ జిల్లా సదాశివపేటలోని వోక్సల్ యూనివర్సిటీ ప్రాంగణంలో నవంబర్ 14 నుంచి 16 వరకు జరగనున్న జాతీయస్థాయి(నేషనల్) జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో చరణ్ గౌడ్ పాల్గొననున్నాడు. ప్రస్తుతం చరణ్ గౌడ్ ఖమ్మంలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ అకాడమీలో, సర్దార్ పటేల్ స్టేడియంలో తెలంగాణ సీనియర్ అథ్లెటిక్స్ కోచ్ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నాడు. జిల్లాస్థాయి పోటీల్లో రెండు బంగారు పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు అర్హత పొందిన చరణ్ గౌడ్‌ను కోచ్ మహమ్మద్ గౌస్, కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించి ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## మియాపూర్‌లో ఘనంగా బండారు మోహన్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు



మియాపూర్ నీలగిరి వార్త.. మియాపూర్‌లో కాంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి బండారు మోహన్ ముదిరాజ్ జన్మదిన వేడుకల ను శనివారం రోజు మియాపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీతో పాటు పలువురు మాజీ కార్పొరేటర్లు పాల్గొని బండారు మోహన్ ముదిరాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో సంఘ సేవకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు పాల్గొని మోహన్ ముదిరాజ్ ను శాలువా తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు బండారు రామ్ చందర్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, గోపాల్ ముదిరాజ్, నవ తెలంగాణ పత్రిక శేరిలింగంపల్లి ఇంచార్జ్ పి. నర్సింలు , అక్షిత దినపత్రిక శేరిలింగంపల్లి ఇంచార్జ్ బండి రామకృష్ణ గౌడ్ లతో పాటు అభిమానులు, అనుచరులు పాల్గొని అంగ రంగ వైభవంగా పతాకలు పేల్చి సందడి చేశారు.

## శ్రీదేవిశరన్నవరాత్రి ఉత్సవాలలో బిజెపి సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ కంజర్ల కృష్ణ మూర్తి..



రామచంద్ర పురం నీలగిరి వార్త..భారతి నగర్ డివిజన్ ఎంఐజి లో జరిగిన వివిధ కాలనీలలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సంగారెడ్డి జిల్లా స్పో ర్ట్స్ కన్వీనర్ కాంజర్ల కృష్ణమూర్తి దంపతులు ఈ కార్యక్రమంలో సునంద కృష్ణమూర్తి ,సాయి వెంకట హర్ష తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని భారతదేశం సుభిక్షంగా ఉండాలని కోరుకోవడం జరిగింది.

## శ్రీశ్రీశ్రీ మాత గోవిందమ్మ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ప్రసన్న దేవాలయం షష్టమ వార్షిక జగత్ కళ్యాణ మహోత్సవం..

### కార్యక్రమంలో పాల్గొన్న కంజర్ల కృష్ణమూర్తి

పటాన్ చేరు నీలగిరి వార్త.. పటాన్చెరులో శ్రీశ్రీశ్రీ మాత గోవిందమ్మ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ప్రసన్న దేవాలయం షష్టమ వార్షిక జగత్ కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి బిజెపి సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ ,విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి పాల్గొనడం జరిగింది. శ్రీధర్ చారి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీధర్ చారి, సాయి వెంకట హర్ష చారి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ప్రభుత్వానికి ముందు చూపు లేకనే విద్యుత్ కోతలు

### ఎలెనినో వల్ల సమస్య ఉంటుందని 6 నెలల ముందే తెలిసినా ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదు

### కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
రైతులకు కోతలు లేని నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనత పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మరియు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి ల ఆధ్వర్యంలో సబ్ డివిజన్ కార్యాలయం ముందు ధర్నా చేయటం జరిగింది. అనంతరం విద్యుత్ ఎస్ఈ సాల్య నాయక్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు, బీజేఎల్పీ ఉపనేత కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి ముందు చూపు లేకనే రైతులు విద్యుత్ కోతలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఎలెనినో వల్ల సమస్య ఉంటుందని 6 నెలల ముందే తెలిసినా ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టలేదనీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కాళేశ్వరం పేరిట గత ప్రభుత్వాన్ని విమర్శించడం పై ఉన్న శ్రద్ధ రైతుల సమస్యల పరిష్కారంపై పెట్టడం లేదనీ అన్నారు. ఈ పంట కి నీళ్ళు తప్పనిసరిగా ఇవ్వాలనీ , యాసంగి పంటకి క్యాబ్ ప్రణాళిక ఇప్పుడే తయారు చేయాలనీ డిమాండ్ చేశారు. లేకపోతే త్రాగు నీటికి కూడా ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందనీ అన్నారు.

# పుల్ మామిడిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..!

### సర్పంచ్ దాన నర్సిములు ఆధ్వర్యంలో పండుగ వేడుకలు..!

### తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు..!!





**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు నవాబుపేట్ మండలంలోని పుల్ మామిడి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దాన నర్సిములు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపాయి. మహిళలు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, పూల వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ సందర్భంగా మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో సంబరాలు చేసుకున్నారు. పూలతో అలంకరించిన బతుకమ్మలతో గ్రామంలో సందడి నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇలాంటి పండుగలు గ్రామ ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు మన సంస్కృతీ సంప్రదాయాల పట్ల గౌరవాన్ని మరింత పెంచుతాయని తెలిపారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ దాన నర్సిములు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ పాలకవర్గ సభ్యులు, నాయకులు మేడిపల్లి వెంకటయ్య, భీమ్ రెడ్డి, రామకృష్ణారెడ్డి ఉపసర్పంచ్ నాగిరెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి నితిన్, వార్డు మెంబర్లు .,గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ శ్రీదేవి టాకీస్ 4 లైన్ రోడ్ విస్తరణ, కల్వర్టు నిర్మాణం పనులను పరిశీలించిన పి ఎ సి చైర్మన్ గాంధీ



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..
చందానగర్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి ( ఎన్ హెచ్ -65) శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్ పూర్ వరకు రూ. 45 కోట్ల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే 2.7 కటి మీ పొడవుతో 4 లైన్ రహదారి విస్తరణ మరియు 2 లైన్ సర్వీస్ రహదారి విస్తరణ పనులలో భాగంగా జాతీయ రహదారి నుండి శ్రీదేవి థియేటర్ రోడ్డు కు కలిపే లింక్ రోడ్డు ను మరియు నాలా పై నిర్మిస్తున్న బాక్స్ కల్వర్టు నిర్మాణం పనులను తాజా మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస రావు , ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ల తో కలిసి పరిశీలించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ
ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ చందానగర్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి (ఎన్ హెచ్ -65) శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్ పూర్ వరకు రూ. 45 కోట్ల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే 2.7 కటి మీ పొడవుతో 4 లెన్ రహదారి విస్తరణ మరియు 2 లెన్ సర్వీస్ రహదారి విస్తరణ పనులలో భాగంగా జాతీయ రహదారి నుండి శ్రీదేవి థియేటర్ రోడ్డు కు కలిపే లింక్ రోడ్డు ను మరియు నాలా పై నిర్మిస్తున్న బాక్స్ కల్వర్టు నిర్మాణం పనుల లో వేగం పెంచాలని, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా బాక్స్ కల్వర్టు నిర్మాణం చేపట్టాలని, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా బాక్స్ కల్వర్టు నిర్మాణం చేపట్టాలని , లింక్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ,పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, పనులలో అలసత్వం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు.
శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నిత్యం ట్రాఫిక్ రద్దీ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని, ట్రాఫిక్ కష్టాల నుండి గట్టెక్కించే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయ రహదారుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగినది అని, ట్రాఫిక్ రహిత సమాజం కోసం రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం జరిగినది, జాతీయ రహదారి నుండి శ్రీదేవి థియేటర్ రోడ్డు కు కలిపే లింక్ రోడ్ల ను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు.
శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ పనులలో భాగంగా అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు గట్టెక్కెల చూడాలని,రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలని, త్వరితగతిన పూర్తి చేయాలని పి ఎ సి చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్ బల్ల, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### పూల పండుగలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు,

### మహిళా కౌన్సిలర్లు, ఉద్యోగులు

### తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ: చైర్‌పర్సన్ పున్న శైలజ



దేవరకొండ, నీలగిరి వార్త తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళా కౌన్సిలర్లు, మహిళా ఉద్యోగులు, రిసోర్స్ పర్సన్లు (ఆర్పీలు), నాలుగో తరగతి ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి కార్యాలయానికి తీసుకువచ్చిన మహిళలు, వాటి చుట్టూ చేరి సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆడుతూ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం పూల అందాలతో కళకళలాడింది. మహిళలంతా సంప్రదాయ ఉత్సాహంతో బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ బతుకమ్మల చుట్టూ తిరుగుతూ వేడుకల్లో పాల్గొన్నారు. "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.." అంటూ మహిళలు ఆలపించిన పాటలు అక్కడి వాతావరణాన్ని పండుగ శోభతో నింపాయి. మహిళల కోలాహలం, సంప్రదాయ పాటలు, అందంగా పేర్చిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ**

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ ప్రజల జీవన విధానానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలను సేకరించి, వాటిని అందంగా పేర్చి పూజించడం బతుకమ్మ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలకు పవిత్రమైన స్థానం కల్పించే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ ఎంతో ప్రత్యేకమైనదని, తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలు ఐకమత్యంతో కలిసి బతుకమ్మ ఆడటం ద్వారా పరస్పర ఆత్మీయత, స్నేహభావం, సామాజిక ఐక్యత మరింత పెరుగుతాయని తెలిపారు.

**ప్రభుత్వ కార్యాలయాల్లో బతుకమ్మ సంబరాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశం**

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాల్లో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నట్లు చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు తెలిపారు. ఇందులో భాగంగా దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో మహిళా కౌన్సిలర్లు, మహిళా ఉద్యోగులు, ఆర్పీలు, నాలుగో తరగతి ఉద్యోగులతో కలిసి బతుకమ్మ వేడుకలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇటువంటి పండుగలను నిర్వహించడం ద్వారా ఉద్యోగుల్లో పరస్పర స్నేహభావం పెరగడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై గౌరవం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. విధి నిర్వహణతో పాటు తెలంగాణ పండుగలను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం మన సంస్కృతిని కాపాడుకునే మంచి ప్రయత్నమని తెలిపారు.

**పాటలు, ఆటలతో సందడిగా వేడుకలు**

మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో మహిళలంతా రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి తీసుకువచ్చారు. వాటిని ఒకచోట ఏర్పాటు చేసి, చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఆనందంగా గడిపారు. పూలతో పేర్చిన బతుకమ్మలు, మహిళల సమూహ గీతాలు, సంప్రదాయ ఆటలు వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చాయి. బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాకుండా మహిళల ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మన ప్రాంతీయ సంస్కృతిని కాపాడటంతో పాటు సామాజిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయని అభిప్రాయపడ్డారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు**

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ గౌడ్, శక్రు నాయక్, జగమంత్, మహిళా ఉద్యోగులు అర్చన, పద్మ, వర్షిత, మహిళా కౌన్సిలర్లు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, ఆర్పీలు, నాలుగో తరగతి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ పండుగను మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడంతో కార్యాలయ ప్రాంగణం పూల పరిమళాలతో, మహిళల పాటలతో పండుగ శోభను సంతరించుకుంది.

# దసరా పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలి

## జిల్లా ఎస్పీ. స్నేహ మెహ్రా, ఐపీఎస్




నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధివికారాబాద్ జిల్లావ్యాప్తంగా దసరా పండుగ సందర్భంగా నిర్వహించే బతుకమ్మ వేడుకలు, రావణ దహనం, దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎస్పీ. స్నేహ మెహ్రా, ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ (పీపీటీ ) ద్వారా పలు సూచనలు, మార్గదర్శకాలను వివరించారు.

జిల్లావ్యాప్తంగా మొత్తం 407 దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించిన నేపథ్యంలో, ప్రతి విగ్రహం నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో అవసరమైన చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. నిమజ్జన మార్గాలను ముందుగానే పరిశీలించి, అవసరమైన ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువులు, కుంటలు, ఇతర జలాశయాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నిమజ్జన సమయంలో చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఉత్సవ నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించే రావణ దహన కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున, ఆయా ప్రాంతాల్లో జనసమూహాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజల భద్రతకు సంబంధించి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమాలు జరిగే ప్రదేశాలను ముందుగానే పరిశీలించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. బతుకమ్మ వేడుకలు, రావణ దహనం, దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలన్నీ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ గారు అధికారులకు సూచించారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, దసరా పండుగను శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శ్రీ రాజేష్ మీనా, ఐపీఎస్, డీఎస్పీలు, సీఐలు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కమాన్ పూర్ గ్రామంలో డంపింగ్ యార్డ్ వద్దు..?



కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు క్యాదాసి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం లో మాట్లాడుతూ ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు మేము ఒకటే ప్రశ్న అడుగుతున్నాం.ప్రజల ఆరోగ్యం కంటే డంపింగ్ యార్డ్ ముఖ్యమా? ప్రజల భవిష్యత్తు కంటే అధికారుల నిర్ణయాలు ముఖ్యమా ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా, గ్రామ ప్రజల ఆందోళనలను పట్టించుకోకుండా నిర్ణయాలు తీసుకుంటే ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకు విలువ ఎక్కడ ఉన్నట్లు?డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల దుర్వాసన, దోమలు, ఈగలు, భూగర్భ జలాల కాలుష్యం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందా లేదా అనే విషయాన్ని అధికారులు ముందుగా సమగ్రంగా పరిశీలించాలి. ప్రజలకు వాస్తవాలు వివరించాలి.మేము అభివృద్ధికి వ్యతిరేకం కాదు. కానీ మా గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని, మా పిల్లల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే నిర్ణయాలను మాత్రం సహించం! మా ఏర్పాటు ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి.రెండవది. పర్యావరణం, భూగర్భ జలాలు, ప్రజారోగ్యంపై నిపుణులతో సమగ్ర విచారణ జరిపించాలి.ప్రజల అభిప్రాయాలను పక్కనపెట్టి ఏకపక్షంగా ముందుకు వెళ్తే, కమాన్ పూర్ గ్రామ ప్రజలంతా కమాన్ పూర్ గ్రామం చెత్తను తీసుకొచ్చి పడేసే ప్రాంతం మాత్రమే కాదు. ఇక్కడ మనుషులు నివసిస్తున్నారు. కుటుంబాలు ఉన్నాయి. పిల్లల భవిష్యత్తు ఉంది. రైతుల జీవనాధారం ఉంది! ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత. ఆ బాధ్యతను అధికారులు విస్మరించకూడదు.చివరిగా మరోసారి స్పష్టంగా చెబుతున్నాం:డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రక్రియను నిలిపివేయాలి!

ప్రజల అభ్యంతరాలను పరిష్కరించాలి!

కమాన్ పూర్ గ్రామ ప్రజల హక్కులను గౌరవించాలి!

మా పోరాటం న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్యబద్ధంగా కొనసాగుతుంది!

ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరే అనిల్మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పెనుమట్ల బాబు వార్డ్ మెంబర్లు అరిగాల మల్లేశం, తోడేటి మధు, బోనాల అంజయ్య యువజన సంఘాల కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు బోనాల సంపత్ భూస కొమురయ్య మేడి శ్రీను,బోడ్ల శ్యాము నవుడ్ల శంకర్ వేముల అనిల్ ,ఏనుమట్ల జగన్, బొబ్బిటి కనుకయ్య, మోహన్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు,

# షోయబ్ ఉల్లా ఖాన్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి..

## బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం డి. ముజీబ్



కరీంనగర్ ప్రతినిధి నీలగిరివార్త

కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో శనివారం రోజున బిజెపి మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ఆధ్వర్యంలో ప్రముఖ పాత్రికేయుడు, అమరవీరుడు షోయబ్ ఉల్లా ఖాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా బిజెపి మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ షోయబ్ ఉల్లా ఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు., నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలాన్నే ఆయుధంగా చేసుకుని అక్షర పోరాటం చేసిన ధైర్యశాలి, మహనీయుడు షోయబ్ ఉల్లా ఖాన్ అని కొనియాడారు. ప్రజల స్వేచ్ఛ, హక్కుల కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన ఆయన పోరాట పటిమ నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీరుడు , నిర్భయ జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, మైనార్టీ మోర్చా ప్రతినిధులు,సమీయుల్లా అహ్మద్, మొహమ్మద్ సైద్, అబూబకర్, ఫయాజ్ చిస్తి, సర్దార్, మహమ్మద్ ఆతీఫ్, అమీర్, రౌఫ్ తదితరులు కార్యకర్తలు పాల్గొని అమరవీరుడు షోయబ్ ఉల్లా ఖాన్ సేవలను గుర్తుచేసుకున్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవం బతుకమ్మ - జిఎం రాధాకృష్ణ.

## ఆట మనదే పాట మనదే - శ్రీవాణి రాధాకృష్ణ.




నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, విశిష్ట జీవన విధానానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను జీఎం కార్యాలయంలోని మహిళా ఉద్యోగులందరు కలిసికట్టుగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, సేవా అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ హాజరయ్యారు. ప్రత్యేకంగా అలంకరించిన బతుకమ్మల చుట్టు మహిళలతో కలిసి ఆటపాటలతో వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, సేవా అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రకృతిలో లభించే రంగురంగుల తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, పూలనే దైవంగా పూజించే గొప్ప సాంప్రదాయం ఒక్క మన తెలంగాణ నేలకే సొంతం అన్నారు. ప్రకృతిని, స్త్రీ శక్తుల్ని గౌరవించే ఏకైక పండుగ బతుకమ్మ అని నేడు జీఎం కార్యాలయంలోని మహిళలు అందరూ ఒకే చోట ఒకే కుటుంబంలా చేరి, బతుకమ్మ ఆటపాటల్లో ఉత్సాహంగా పాల్గొని సంబరాలను జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని అన్నారు. బతుకమ్మ పండుగ అనేది కేవలం సంబరం మాత్రమే కాదని మన ఐక్యతకు, స్నేహభావానికి, తెలంగాణ ఆత్మగౌరవానికి బతుకమ్మ నిదర్శనం అన్నారు. ప్రకృతికి మానవాళికి ఉన్న అనుబంధాన్ని ఈ పండుగ తెలియజేస్తుందని చెరువులు నిండి, పూలవనాలు వికసించే ఈ శరదృతువులో ఆడపడుచులందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలని అందరికి బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జి.ఎం జి. ఎల్. ప్రసాద్, శాంతిఖని ఏజెంట్ సంతోష్ కుమార్, డీ.జీ.ఎం పర్సనల్ సి.హెచ్ అశోక్, ఏరియా సెక్యూరిటీ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ పి.ఓ సత్యనారాయణ, మహిళ క్లబ్ సభ్యులు లక్ష్మి రఘు కుమార్ జి.ఎం సేఫ్టీ, వాసవి జి.ఎల్ ప్రసాద్, పద్మప్రియ ఆర్.వి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఏ.జీ.ఎం ఎఫ్ అండ్ ఏ, ఏ.ఐ.టీ.యూ.సీ ఫిట్ సెక్రటరీ సి హెచ్ సృజనగీతిక, ఏ.ఐ.టీ.యూ.సీ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ టి.జ్యోతి, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# పండగకు ఊరెళ్లండి..

# దొంగలకు ఛాన్స్ ఇవ్వొద్దు

**- ఇంటికి తాళం వేసి ఊరెళ్తున్నాం.. దొంగలతో మనకేంటి అంటే అది ప్రమాదమే, జరభద్రం.**

**- పండగలు, సంబురాలలోపడి జాగ్రత్తలు మరవద్దు!**

**- ఊరెళ్లే ముందు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి.. ఇంటి భద్రత, ప్రయాణ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వండి**

**- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: దసరా పండుగకు సొంతూళ్లకు వెళ్తున్నారా? కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవడానికి ప్రయాణమవుతున్నారా? అయితే బయలుదేరే ముందు ఒక్కసారి మీ ఇంటి భద్రతను పరిశీలించండి. ఎందుకంటే, మీ ఇంటికి వేసిన తాళం దొంగలకు ఆహ్వానం కాకూడదు.

దసరా పండగ సందర్భంగా ప్రజలు తమ సొంత గ్రామాలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేవారు తగు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర సూచించారు. సుదూర ప్రాంతాలకు వెళ్లేవారు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

దొంగలు ఎప్పుడు వస్తారో చెప్పలేం.. కానీ మన జాగ్రత్తలతో వారి ఆట కట్టించవచ్చు.

ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే సాధ్యమైనంత వరకు బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలి.

ఊరికి వెళ్లే ముందు నమ్మకమైన పొరుగువారికి సమాచారం ఇచ్చి, ఇంటి డోర్స్,పరిసరాలను గమనించాలని కోరాలి.

ఇంటికి నాణ్యమైన తాళాలు ఏర్పాటు చేసుకోవాలి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వీలైతే మొబైల్ ఫోన్ ద్వారా పర్యవేక్షించేలా అనుసంధానం చేసుకోవాలి.

ఇంటి లోపల, బయట అవసరమైన చోట్ల లైట్లు వెలిగేలా చూసుకోవాలి. వాహనాలను సురక్షిత ప్రదేశంలో పార్కింగ్ చేసి, హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ కూడా వేయాలి.

ప్రయాణ వివరాలను, ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని సామాజిక మాధ్యమాల్లో బహిరంగంగా వెల్లడించకూడదు.

౨ కాలనీలు, గ్రామాల్లో గస్తీ నిర్వహణకు సహకరించాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే డయల్ 112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.

దసరా పండుగ ప్రయాణాల్లో రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు ధరించాలని, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రాత్రివేళ ప్రయాణించేటప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. అలసటగా ఉన్నప్పుడు వాహనం నడపకుండా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.

ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడం, శాంతిభద్రతలను పరిరక్షించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. పండుగను ఆనందంగా జరుపుకుంటూనే భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని, పోలీసు శాఖ సూచనలు పాటిస్తూ సహకరించాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో అమ్మ వారిని పూజించిన మున్సిపల్ చైర్ పర్సన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా కేంద్రంలోని వైద్యనాత్ కాలనీలో శ్రీ సింహాసనేశ్వరి దుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గ మాత అమ్మ వారిని ఏడవ రోజైన శనివారం శ్రీ మహాలక్ష్మి మాతా అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేసి దూప, దీప, నైవేధ్యాలు సమర్పించారు.అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మ వారిని కాలనీవాసులందరూ కలిసి పూజించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింహాసనేశ్వరి దుర్గా మాత ఉత్సవ సమితి సభ్యులు, సుధీర్ రెడ్డి, కృష్ణ రెడ్డి ,విష్ణు, లక్ష్మణ్, నాగరాజు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

Printed , Published AND Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V. M. PRINTER'S Plot no 108,Shivashankar Colony , Kuntloor (v ), Abdullapurmet (m), Rangareddy district, Telangana. Published at V. M. PUBLICATIONS,plot no 108,Shivashankar colony, Kuntloor (v), Abdullapurmet (m), Rangareddy district, Telangana state. Pin: 501505.
Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO : APTEL : 31957 / 2009. CELL NO : 9676549223.